## మహిళా వర్సిటీకి ఐఎస్ఓ గుర్తింపు

**మూడు సర్టిఫికేషన్లతో పాటు, గ్రీన్ జోన్ ఎక్సలెన్స్ అవార్డు**



ఐఎస్ఓ సర్టిఫికేషన్‌ను స్వీకరిస్తున్న వీసీ ప్రొఫెసర్ ఉమ

**తిరుపతి సిటీ:** శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం గురువారం మరో అరుదైన ఘనత సాధించింది. వర్సిటీలోని పలు విభాగాల్లో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలకుగాను మూడు ప్రతిష్టాత్మక ఐఎస్ఓ (ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్) సర్టిఫికేషన్లతో పాటు గ్రీన్ జోన్ సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డును సాధించింది. 'ఎడ్యుకేషనల్ ఆర్గనైజేషన్ మేనేజ్‌మెంట్ సిస్టం'లో ఐఎస్ఓ 21001 :2018, 'ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టం'లో ఐఎస్ఓ 50001: 2018, 'ఎన్విరాన్మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టం'లో ఐఎస్ఓ 14001 : 2015 సర్టిఫికేషన్లు పొందింది. ఐఎస్ఓ ఆడిటర్ ఆలపాటి శివయ్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజనీ, ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ త్రిపుర సుందరిలకు సర్టిఫికెట్‌లను అధికారికంగా అందజేశారు. ఇప్పటికే వర్సిటీ, నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) 'ఎ ప్లస్' గ్రేడ్ సాధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన సంగతి తెలిసిందే.

### వర్సిటీకి స్వర్ణ కిరీటం లాంటిది

మహిళా వర్సిటీకి ఐఎస్ఓ గుర్తింపు రావడం సంతోషంగా ఉంది. వర్సిటీ ఇప్పటికే ఎన్నో మైలురాళ్లను అధిగమించినప్పటికీ, ఐఎస్ఓ గుర్తింపు స్వర్ణ కిరీటంతో సమానం. ఈ గుర్తింపు బోధన, బోధనేతర సిబ్బంది సమిష్టి కృషి ఫలితం. భవిష్యత్‌లో మరింత కృషి చేసేందుకు ఈ గుర్తింపు ప్రోత్సాహాన్ని అందిస్తుంది.

– ప్రొఫెసర్ వీ ఉమ, పద్మావతి మహిళా వర్సిటీ వీసీ





TBI Startup received 3rd prize at Global Innovators Challenge from Dr. Pemmasani Chandrasekhar, Minister of State for Rural Development and Communications

## ఆయన సేవలు చిరస్మరణియం



తిరుపతి విద్య ఏప్రిల్ 14 ప్రభాత వార్త

భారతావనికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు యువత కృషి చేయాలని మూడవ అదనపు జిల్లా జడ్జి ఎమ్ గురునాథ్ పిలుపునిచ్చారు.సోమవారం పద్మావతి మహిళా వర్సిటీలో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకులకు ఆయన ముఖ్యఅతిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర వచ్చేనాటి దేశంలో చాలా వ్యత్యాసాలతో పాటు అడుగంటిన ఆర్థిక స్థితితో కొట్టుమిట్టాడుతున్న నేపథ్యంలో రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహనీయుడన్నారు.ఆర్థికంగా,సామాజికంగా, రాజకీయంగా

## మహిళా వర్సిటీలో ఎన్ఎస్ఎస్ అవార్డులు ప్రదానం



అవార్డు గ్రహీతలతో వర్సిటీ అధ్యాపకులు, అధికారులు

**తిరుపతి సిటీ:** పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్‌లో ఉత్తమ సేవలు అందించిన వలంటీర్లకు, ప్రోగ్రాం ఆఫీసర్లకు మంగళవారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ రజిని చేతుల మీదుగా అవార్డులను, పశంసాపత్రాలను అందజేశారు. బెస్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ అవార్డు డాక్టర్. యువ, డాక్టర్ పద్మ, బెస్ట్ యూనిట్ అవార్డు డాక్టర్ వజిహాభాను, డాక్టర్ కే.రుక్మిణి, బెస్ట్ పీఓ సెకండ్ రన్నరప్‌గా డాక్టర్ హేమావతి, డాక్టర్ భారతి, అప్రిషియేషన్ అవార్డును డాక్టర్ అనిత అందుకున్నారు. అలాగే యూనివర్సిటీ బెస్ట్ వలంటీర్‌గా ఎం.రమ్యకు, 22మంది వలంటీర్లకు అప్రిసియేషన్ అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్లు టీ.సుధా, విజయలక్ష్మి, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ గంగా భవాని, కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ మల్లికార్జున, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఐవీ లలిత కుమారి పాల్గొన్నారు.

## నైతిక విలువలు అందించడం గురువుల బాధ్యత



కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్స్, విద్యా విభాగం అధ్యాపకులు

**తిరుపతి ఎడ్యుకేషన్, ఏప్రిల్ 25 (ఆంధ్రప్రభ)** గురువులు తమ జ్ఞానం, నైపుణ్యాలు, నైతిక విలువలును సరిగ్గా అందించడమే సమాజం ఉపాధ్యాయులకు అప్పగించిన బాధ్యతని డీన్ పి.విజయలక్ష్మి అన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, సీబీఎస్ఈతో కలిసి సీబీఎస్ఈ పాఠశాలల ప్రిన్సిపాళ్లకురెండు రోజులు జాతీయస్థాయి ఎక్స్‌పోజర్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ హ్యుమానిటీస్ అండ్ మానేజ్మెంట్ విజయలక్ష్మి,ప్రొ.టి.సుధ హాజరై విశ్వవిద్యాలయం మహిళలను అన్ని రంగాలలో తీర్చిదిద్దడానికి 42 ఏళ్ళ క్రితం స్థాపించబడిందన్నారు.ప్రవేశం, సమానత్వం, నాణ్యత, అందుబాటు, బాధ్యత అనే ఐదు ప్రధాన సూత్రాల ఆధారంగా జాతీయ విద్యా విధానం ఎన్ఈపి 2020 రూపుదిద్దుతుందని తెలిపారు. భవిష్యత్తులో జాతీయ,ప్రపంచస్థాయి సవాళ్ళను ఎదుర్కొనే విధంగా యువ మేధావులను సిద్ధం చేసేందుకు తోడ్పడుతుందన్నారు. డీన్లు, వివిధ రాష్ట్రాల నుంచి 50 మంది సి.బి.ఎస్.ఈ ప్రిన్సిపాల్స్, విద్యా విభాగం అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.













## Glimpses of Annual Day













## Published by Central Networking Facility

